# అసలుసంగతి

శ్రీ ఆచార్య రామ్‌షా "కళాకేళి"

> "అనుకరణ మహావ్యాధి. ఇది పట్టుకున్నదంటే మరి వదలదు. కవిత్వంలో పెద్దలువున్నారు. వాళ్ళకెంతమందనీ ప్రతిధ్వనులు. ఒక్కడికీ కంఠంలేదు సరిగదా జీవంలేదు. "నేను చనిపోవుచున్నాను" అని ఒక కవిఅంటే, మరొక క్రొత్తకవి "ఏను కానిపోవుచున్నాను" అంటాడు. "ఏణుగాణిబోబుజుణ్ణాణు" అనైనాఅనడు? ఏమిరా పిచ్చివాడని అనుకొనేవాళ్ళం."

''అసలు యేదైనాసరే, మెదడు లేకండా ఒకళ్లుచేశారని చెయ్యడంఅంత చండాలమైన పని లేదు. అది కుక్క బ్రతుకు కంటేకూడా నీచం అన్నమాట. వ్యక్తిత్వంలేని మానవుడు కుక్కకంటే కూడా అధముడు..''

మాటలు చాలా జోరుగా విసిరేస్తున్నాను. మాన్సు అంటున్నాడు. కాకినాడలో ఒక బేంకర్ ఏంచేశాడట! లండన్ వెళ్ళాడట. తాగి, తాగి, తందనాలుపాడి, ఆమ్లెట్టులు పీకి, ఇంగ్లీషు ముండల్ని తీసుకువచ్చాడట!

అది నాగరికత అని; ఆమె, పొగపీల్చగల ఆమె-మన భారతీయ సాంప్రదాయాల్ని వదలి కొన్ని శతాబ్దులు ముందుకుపోయిందట!

నేను నచ్చచెపదామని యెంతో ప్రయత్నించా. ''నువ్వు బూర్జువావి'' అన్నాడు; దేశం బూజుపట్టిన నాబోటివాళ్ళతో నింపబడే, బానిసతనంతో కృంగుతోందన్నాడు.

పైగా "Schillar ఏమన్నాడో తెలుసా? Man is an imitativecreature, and whoever is foremost leads the heard" అన్నాడు.

నాకు వళ్ళు మండింది. ''ఆమ్ని బస్ కోచ్ మన్ ఏమన్నాడో తెలుసా? డోల్డర్ పిస్కీ ఘాం ఘూం యేమన్నాడో తెలుసా? నువ్వొత్త వెధవన్నాడు'' అన్నా.

దానితో అతని ముక్కు హైడ్రజన్ ఫ్లోరైడ్‌ను పీల్చింది, నాలిక పెకలలేదు. స్థాయి తగ్గించి మెల్లగా అన్నా.

అల్లాగే సినిమాల్లో. హిందీవాళ్లు ఏమంటే మనం అదే. అప్పుడు 'మనం' ఎందుకు?—హిందీ వాళ్ళుంటే చాలదూ?

నువ్వు నాగరికత మాటన్నావ్! నువ్వు చెప్పిందీ నిజమే నందాము. మన దేశం అంతకంటే ముందుకుపోయిందిగా చుట్టకాల్చడంలో. ఉదాహరణకు చూడు! తూర్పువాళ్ళు, లంక పొగాకు చుట్టల్ని మంటభాగం నోట్లో పెట్టుకొని, దవడల్ని నొక్కిపట్టి నిలబడతారు మొగాళ్లకంటే ధీమాగా—

మన పాకీ ఆడవాళ్ళు (ఒరియావాళ్లు) ఈ అడ్డపొగ నాగరికతలో నిత్యాగ్ని హోత్రులన్నమాట! అరవలు అయితా జ్ఞులే! పొగాకు బేళ్ళు బేళ్లే నమిలేస్తారు.

అక్కడ లండన్ వాళ్లు తాగుతారు, మరిక్కడా పాటకజనం అంతే - మారు మనువులు, విడిపోవడాలు, ఇక్కడా వున్నాయ్!

మరి చిక్కు ఎక్కడ వస్తోందంటే, మన ఉత్తమ తరగతివాళ్లు, అక్కడి అధమాధమ తరగతితో పోల్చుకొని, మనం కూడా ఆ పాశ్చాత్య నాగరితను పొందలేమేమా! అని ఏడుస్తారు.

అక్కడి వుత్తమ తరగతి మనలాగే వుంటుంది.

అనవసరంగా మోసపోవద్దన్నమాట! నాగరికత అదే అనుకోవటం! యేమంటావ్!'' అన్నా.

''ఏమోరా! మా Socialogy లో అల్లా చెప్పారు'' అన్నాడు.

''అవును. ఈ వెధవ చదువులే కొంపలు తీస్తున్నాయి. అన్నట్టు పేపర్లు బాగా ఆనర్సు చేశావా?'' అన్నా.

ఇంతలో రైలు కదిలిపోయింది.

(Rochebrune గారి life in England చదివి).


# అయోడిసాల్

[రక్తమును శుభ్రపరచునది]

శరీరములో అధికోష్ణం ఉండుటవల్ల కలిగే జబ్బులు పై నుదహరించిన ఔషధం 'అయోడిసాల్'ను సేవించినచో నివారణవుతాయి. గజ్జి, తామర, దురద, కీళ్ళవాతం చర్మవ్యాధులన్నీ 'అయోడిసాల్'ను విడవకుండా వాడినచో నయమౌతాయి. రక్తాన్ని శుభ్రపరుస్తుంది. అంతేకాకుండా రక్త గమనాన్ని అధికపరుస్తుంది.

తయారుచేయువారు. — **THE SOUTH INDIAN MFG. CO.,**
Dhanappa Mudali St., MADURA.

మదరాసు పట్టణానికి ఆంధ్ర జిల్లాలకు ఏజంట్లు : — ***RAJAN DRUG STORES,***
155, Nyniappa Naick St., G. T., MADRAS.